నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
10 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు పల్నాడు



# కోటి పుణ్యాలకు సాటి.. ఈ ముక్కోటి ఏకాదశి!

ధనుర్రాశిలో సూర్యుడు సంచరించే మాసం- ధనుర్మాసం. ఈ మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశిగా వ్యవహరిస్తారు. ముక్కోటి దేవతలైన బ్రహ్మ, వరుణ, ఇంద్ర, రుద్ర గణాలు అసురశక్తులపై విజయాన్ని సాధించడానికి శ్రీహరి అనుగ్రహాన్ని ఆకాంక్షించాయి. శ్రీహరి దర్శనాన్ని పొంది, విష్ణు కరుణకు పాత్రులయ్యాయి. సకల దేవతలూ వైకుంఠ నారాయణుడి దర్శనం పొందిన ఆ మహత్తర సందర్భమే- ముక్కోటి ఏకాదశి. ధనుస్సంక్రమణం నుంచి మకర సంక్రమణం వరకు ఉండే 'మార్గళి' మాసం మధ్య ముక్కోటి వస్తుంది. ఉత్తరాయణ పుణ్యకాలానికి ముందు ముక్కోటి దేవతలతో కూడి ఉన్న మధుసూదనుడిని ముక్కోటి ఏకాదశినాడు ఉత్తర ద్వారం గుండా ఆలయాల్లో దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరతాయని విశ్వాసం. ముక్కోటి ఏకాదశికి 'మహాహరివాసరం' అని పేరు. విశ్వమంతా వ్యాపించిన విష్ణుశక్తిని ఆవాహన చేసుకుని, ప్రతికూల శక్తుల్ని నిలువరించడానికి ఈ పర్వం విశేషమైనదని పద్మపురాణం అభివర్ణించింది. అందుకే ఈ తిథిని భగవదవలోకన దినోత్సవంగా పరిగణిస్తారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- నేడు ముక్కోటి ఏకాదశి
- ముస్తాబవుతున్న ఆలయాల
- పవిత్ర పర్వదినం ముక్కోటి
- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

ఈ రోజున ముక్కోటి దేవతలందరూ విష్ణుమూర్తిని దర్శించుకున్నారని ఓ గాథ. అందుకనే ఈ రోజుకి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చిందట. ఇక ఈనాడే మధుకైటభులనే రాక్షసులకి శాపవిమోచనం కలిగించి, వారికి తన వైకుంఠ ద్వారం వద్ద దర్శనాన్ని అనుగ్రహించాడు విష్ణుభగవానుడు. తమలాగే ఈరోజున ఎవరైతే వైకుంఠ ద్వారాన్ని పోలిన ఉత్తరద్వారాన్ని నిర్మించి స్వామిని దర్శించుకుంటారో, వారికి మోక్షాన్ని ప్రసాదించమని వేడుకున్నారట వారిరువురూ. అప్పటి నుంచీ ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునే ఆచారం మొదలైంది. ఈఏకాదశి నాడే వైకుంఠంలోని విష్ణుమూర్తి వారి ఆంతరంగిక ద్వారాలు తెరుచుకున్నాయి. కాబట్టి దీనికి 'వైకుంఠ ఏకాదశి' అన్న పేరూ స్థిరపడింది.అసలు ఏకాదశి అంటేనే హిందువులకి పరమ పవిత్రమైన రోజు. పూర్వం మురాసురుడనే

మిగతా 3వ పేజీలో





# చట్టం నుండి నేరగాళ్లు తప్పించుకోలేరు

- జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరిక
- నకిలీ పాస్ బుక్‌లు జీడీసీసీ బ్యాంకులో పెట్టి రూ. 5 కోట్లు స్వాహా
- జీడీసీసీలో బయటపడ్డ భారీ కుంభకోణం
- కేసు దర్యాప్తు చేసిన పత్తిపాడు పోలీసులు
- మాజీ తహశీల్దార్, మాజీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌తో సహా 11 మంది నిందితులను అరెస్ట్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రకాశం జిల్లా, కురిచేడు మండలం, పశ్చిమ వీరాయా పాలెం గ్రామానికి చెందిన ఉన్నగిరి. లింగేశ్వరరావు అనే వ్యక్తి పేరు మీద చిన్నకొండ్రు పాడు ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీ లో సుమారు రూ, 6 లక్షల లోను అప్పుగా ఉంది. ఈ విషయం తెలుసుకొని గత ఏడాది సెప్టెంబర్ 18వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రతిపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ప్రతిపాడు సీఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. 2022 ఫిబ్రవరి 23, 24 తేదీల్లో కొన్ని పత్రికల్లో జీడీసిసి బ్యాంకులో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు పెట్టి రూ.5 కోట్ల స్వాహా". చేసినట్టు కథనాలు వచ్చాయి. వీటిని ఆధారంగా చేసుకొని ఈ కేసును దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తులో గత 15 సంవత్సరాలుగా పల్నాడు జిల్లాలో స్థానిక రాజకీయ దళారులు ఎం ఓ. నేరస్థులు.అలవాటు పడిన వైట్-కాలర్ నేరస్థులతో కలిసి నిపుణులు ప్రభుత్వ ఉద్యోగులు సహాయంతో నకిలీ పత్రాలను రూపొందించడం ద్వారా ప్రజా నిధులను దోచుకుంటూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం వారు "అర్హులైన రైతులకు మంజూరు చేసిన పంట రుణాలు మాఫీ" అనే పథకాన్ని ప్రకటించడం వలన, ఈ పథకాన్ని ఆసరాగా చేసుకుని తీసుకున్న నకిలీ రుణాలు మాఫీ అవుతాయనే కోణంలో పల్నాడు జిల్లాలో ప్రాథమికంగా ఈ ఆర్థిక నేరానికి/కుంభ కోణానికి పాల్పడటం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు., తద్వారా ఇతర జిల్లాలకు విస్తరించిందని విచారణలో బయటపడింది. ప్రస్తుతం నమోదైన కేసులో సుమారు 30 మంది నిందితులు కలిసి నకిలీ రైతులను ఎంపిక చేసుకుని బ్యాంకులో వారి పేరు మీద రుణాలు తీసుకునే అంతవరకు ప్రతి ఘట్టంలో వివిధ పాత్రను పోషిస్తూ వచ్చినారు.వారిలో 11 మంది నిందితులను కనిపెట్టి విచారించగా వారు నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు, 1బి.,అడంగల్, ఆధార్ కార్డులు, పాన్ కార్డులను, నకిలీ వరుస నెంబర్లు, విస్తీర్ణాలను వెబ్ లాండ్ , ఇతర ప్రభుత్వ వెబ్సైట్లలో ఎక్కిస్తూ వచ్చే వారని, లోను తీసుకున్న తర్వాత ఆ వివరాలను వెబ్ సైట్లలో నుండి తీసివేసేవారని వెల్లడించారు. మండ్రు సీతారామాంజనేయులు అనే వ్యక్తి నకిలీ పాస్ పుస్తకాలను తయారు చేస్తుండగా, ఆవుల తిరుపతి రెడ్డి అనే వ్యక్తి ఆధార్ కార్డులో అడ్రస్లను మారుస్తూ పాన్ కార్డులను క్రియేట్ చేస్తూ ఉండేవాడు. రుణాల మంజూరుకు అవసరమైన నకిలీ రైతులను తిరువీధుల. యోగయ్య, తురుమెల్ల వెంకట సందీప్ అనేవారు సమకూరుస్తూ ఉండేవారు . వీరికి బొల్లినేడి. రవికుమార్, మాజీ జిడిసిసి ప్రత్తిపాడు బ్రాంచ్ మేనేజర్ , గర్నెపూడి.లేవీ మాజీ మాచవరం ఎమ్మార్వో అను వారు సాంకేతిక సలహాలు, సూచనలు ఇస్తూ ఉంటారు. గురువారం సోమేపల్లి నాగరాజు , జిల్లెళ్లమూడి ప్రభాకర్, తిరువీధుల యోగయ్య మండ్రు. సీత రామాంజనేయులు, సుంకర వెంకటేశ్వర్లు, తురుమెళ్ల వెంకట సందీప్ కుమార్ ఏ సందీప్ నేమలపురి శ్రీనివాసరావు, మానం నాగేశ్వర రావు, బత్తుల లక్ష్మీ నారాయణ ఆవుల తిరుపతి రెడ్డి, గర్నపూడి. లేవీ, రిటైర్డ్ ఎమ్మార్వో తదితరులను ఈ

మిగతా 3వ పేజీలో

## మానవీయత ముసుగులో
# ఆర్థిక అవకతవకలు

**గుంటూరు నగర కమిషనర్ నిర్వాకంపై విచారణ జరిపించాలి**

**బుడమేరు సహాయంపై నిజ నిర్ధారణ చేయాలి**

**పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు**



**గుంటూరు, ప్రతినిధి, మేజర్ న్యూస్**

బుడమేరు వాగు ముంపు బాధితుల సహాయార్థం మనవీయా కోణంలో గుంటు నగరపాలక సంస్థ నుండి విడుదల చేసిన రూ.9,22,97,159 కోట్ల నిధులలో అత్యధిక మొత్తం దుర్వినియోగం, ఆర్థిక దోపిడీ జరిగిందని కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఢిల్లీ)అడిషనల్ సెక్రటరీలకు ఫిర్యాదు చేసిన డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు గురువారం విలేకరులతో తెలిపారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ తో పాటు, ఎక్స్ ఆఫీస్ నెంబర్, పలువురు ఎమ్మెల్సీలు, మేయర్ఇ,ద్దరు డిప్యూటీ మేయర్ల తో కలుపుకుని 57 మంది కార్పొరేటర్లు ఉన్నప్పటికీ ఎవరికి సరైన సమాచారం లేకుండానే, తొమ్మిది కోట్ల పై చీజ్ కు నిధులను ఇస్తాను సారంగా ఖర్చు పెట్టడంపై అనేక అనుమానాలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నట్టు వారు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే అంశాన్ని పలు మార్లు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వడం లేదని తెలిపారు. ఐఏఎస్ హోదాలో ఉన్న గుంట నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని వీర ప్రవర్తన ఐఏఎస్ లకే మచ్చ తెచ్చేలా ఉందన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడి రాజ్యాంగబద్ధంగా కొనసాగుతున్న డిప్యూటీ మేయర్ హోదాలో ఉన్న తాను దుర్వినియోగం అవుతున్న నిధులను సంరక్షణ బాధ్యత తనపై ఉందన్న భావనతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బుడమేరు వాగు ప్రమాదం స్థలం విజయవాడ నగరంలో ఉండడం చేత విజయవాడ నగర కమిషనర్., ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్., ఏసీబీ డైరెక్టర్ జనరల్., మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ సెక్రటరీ.,జి.ఎస్.టి చీఫ్ కమిషనర్.,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.,కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఢిల్లీ)అడిషనల్ సెక్రటరీలకు ఫిర్యాదు చేసినట్లు డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు వెల్లడించారు. తను నమ్మి గెలిపించిన ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తానని, ప్రజాధనం దుర్వినియోగం అయితే చూస్తూ ఉండి ఉండలేనని న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పొడమేరు వాగు ప్రమాదం లో నష్టపోయిన బాధ్యతల కోసం అందించిన ఆహారంలో పొంతన లేని లెక్కలు చూపించారని, ఆ బిల్లులు జారీ చేసే విధానంలో అనేక అవకతవకలు ఉన్నాయని, ఆహారం సప్లై చేసే వారికి కనీసం కనీసం నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన పత్రాలు కూడా లేవని తెలిసిందాన్నారు. ఏసీబీతోపాటు పదు నిఘాసంస్థలకు, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు జిల్లాల కలెక్టర్లకు ఈ సందర్భంగా వివరాలతో కూడిన పత్రాలను అందజేయడం జరిగిందని వాస్తవాలు బయటపడే వరకు న్యాయపోరాటం చేస్తానని పునరుద్ఘాటించారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ సమావేశం




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్స్ లతో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశమును స్థానిక నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద గురువారం జరిగింది. ఈ సమావేశమునకు బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు నాలుగు జిల్లాల పరిధిలో గల మొత్తం 48 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్స్ మరియు జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ హాజరయ్యారు. సమావేశము నందు ఆయా డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్స్ తమ పరిధిలోని సమస్యలను డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకురావడం జరిగినది. ముఖ్యముగా సాగర్ కాలువపై గల జంగిల్ తొలిగించుట, పూడిక తీత, గట్ల పటిష్టతకు మరియు లస్కర్ల సిబ్బంది కొరత మొదలగు సమస్యలను గౌరవనీయ మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో పరిష్కరించగలమని ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తెలియచేసినారు. ఈ సమావేశమునకు నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు గారు, వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్ గోగినేని కోటేశ్వర రావు, మరియు నాగార్జున సాగర్ ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## జనశక్తి మనశక్తి పుస్తక ఆవిష్కరణ : కాపిరెడ్డి కృష్ణారెడ్డి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అవర్ స్టేట్ అవర్ లీడర్ సోషల్ మీడియా మెంబర్స్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ సిపి క్యాంప్ కార్యాలయంలో పూర్వ ముఖ్యమంత్రి మంత్రి వైయస్సార్ సి పి అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి చేత జనశక్తి మనశక్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జనశక్తి మనశక్తి పుస్తక రచయిత తిరుపతి వాస్తవ్యులు కాపిరెడ్డి కృష్ణా రెడ్డి.సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం.గతకాలపు ప్రభుత్వపు పరిపాలన విధానాలను పద్యరూపంలో వివరించారని ఫోరమ్ అధ్యక్షులు జి.శాంతమూర్తి అన్నారు.ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు ముందు ఉన్నాయన్నారు. కాపిరెడ్డి కృష్ణారెడ్డి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపిరెడ్డి కృష్ణారెడ్డి, వారి సతీమణి, జి.శాంతమూర్తి ఉన్నారు. ఈ కార్యక్రమానికి వై.ఈ.ప్రసాద్ రెడ్డి సహకారం అందించారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ గురువారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని జెండా ఊపి మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ శివాజీ చౌక్ వరకు కొనసాగింది. స్వచ్ఛ భారత్ పై ర్యాలీలో పలు నినాదాలు చేశారు. కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ బండి శేషన్న, హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు ,శానిటరి ఇన్ స్పెక్టర్లు,మెప్మా ఆర్పీలు, నగరదీపికలు, శానిటరీ మేస్త్రీలు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పలువురు ప్రధాన ఉపాధ్యాయులకు షోకాస్ నోటీసులు

**జిల్లా విద్యాశాఖ అధికారిని సివి రేణుక**

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు పాత బస్టాండ్ నందు గల పరీక్షా భవన్‌లో ఈ నెల 7న జరిగిన భారత్ స్కౌట్స్, గైడ్స్ బిగినర్స్ సమావేశానికి ఎటువంటి అనుమతి లేకుండా గైర్హాజరైన వారికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి సి.వి. రేణుక గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గుంటూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శిరిపురం, నల్లపాడు, ముట్లూరు, నూతక్కి, పెనుమాక, అంగలకుదురు, యం.పి.పి.యస్., యర్రబాలెం పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై చర్యలు ఎందుకు తీసుకోనగూడదో చెప్పాలని షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వారి అకౌంట్లలో భారత్ స్కౌట్స్ , గైడ్స్ నిమిత్తము డబ్బులు జమ అయినప్పటికి సమావేశమునకు ఎందుకు హాజరు కాలేదో వివరణ ఇవ్వాలని నోటిసులో పేర్కొన్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి సి.వి. రేణుక తెలిపారు.

# సామాజిక స్పృహ కలిగించే కథలు రావాలి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సామాజిక స్పృహ కలిగించే కథలు రావాలి" , దాని వల్ల ప్రజల్లో అనేక సమస్యలపై ఎంతో అవగాహన కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ హెచ్ ఐ.వి ఎయిడ్స్ కంట్రోల్ అదనపు డైరెక్టర్ డా.సరస్వతి అన్నారు. గురువారం రెడ్ క్రాస్ కార్యాలయంలో మారుతి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కథల జాతీయస్థాయి పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ బోర్డ్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సరస్వతి దేవి మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వంటి వాటి మీద ప్రజలను జాగృతి పరుచుట కు కథలు , కళారూపాల ద్వారా అవగాహన కలిగించి చైతన్య పరచవచ్చని తద్వారా ఎయిడ్స్ రహిత సమాజాన్ని ఏర్పరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన తరగతులు నిర్వహిస్తు న్నారని, సొసైటీ చైర్మన్ సునీత హెచ్ఐవి వైరస్ అవగాహన మీద జాతీయ కథల పోటీలు నిర్వహించి, ఔత్సాహిక కథా రచయితలకు బహుమతులు అందజేయడం ఆనందకరమని, వ్యసనములకు దూరంగా ఉంటూ ప్రజలు ఎయిడ్స్ పట్ల జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. జాతీయ కథ పోటీలకు న్యాయమూర్తిగా వ్యవహరించిన ప్రముఖ సినీ గేయ రచయిత రసరాజు మాట్లాడుతూ ఎయిడ్స్ వైరస్ బాధిత కుటుంబాలు వ్యాధి వలన సామాజికంగా అసమానతలకు గురై మానసికముగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి వారికి ఇటువంటి అవగాహన కథల వలన మానసిక ధైర్యము కలుగుతున్నదని, అదేవిధంగా ఈ కథల వలన ప్రజలను చైతన్య పరచి, ఆరోగ్య భారత్ కల సాకారం చేయవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి విజేత కరుణేషు దేవి కథా రచయిత టి. వెంకటప్పయ్య, ద్వితీయ బహుమతి విజేత రత్తాలు కథా రచయిత పివి శేషారత్నం, తృతీయ బహుమతి విజేత పరివర్తన కథ రచయిత ఎం . శ్రీనివాసరావు లను మరియు ప్రోత్సాహక బహుమతులు పొందిన ముందు చూపు కథ రచయిత హైమావతి సత్య, చేతులు కాలాక కథ రచయిత డి.విశాలాక్షి, చీకటి దయ్యం కథ రచయిత ఎన్. ప్రవీణ్ కుమార్‌లను అతిథులు బహుమతులు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ రమణ యశస్వి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పి రామచంద్ర రాజు, మారుతి మహిళా సొసైటీ అధ్యక్షురాలు లఖంరాజు సునీత, సినీ నటులు నాయుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ స్కూల్లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు





**గుంటూరు మేజర్ న్యూస్ :** స్థానిక గుంటూరు ఏ.టి.అగ్రహారం లోని ఆక్స్ ఫోర్డ్ విద్యా సంస్థల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు.చిన్నారులు ఆట, పాటలు, నృత్యాలతో చూడముచ్చట గొలుపుతూ ఎంతో సందడి చేశారు. సంబరాలలో చిన్నారి విద్యార్థులు హిందూ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం విశేషం. ముందుగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సీతామహాలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. అనంతరం ధనుర్మాసంలో వచ్చే సనాతన ధర్మంలో భాగమైన సంక్రాంతి పండుగ యొక్క ప్రాశస్త్యం గురించి వివరించారు. మొదటగా కలశ స్థాపన, సంక్రాంతి లక్ష్మీని ఆహ్వానించడం, చిన్నారులకు భోగి పండ్లు పోయడం, బొమ్మల కొలువు, మల్ల యుద్ధం,కర్ర సాము వంటి ఎన్నో వినోద కార్యక్రమాలు నిర్వహించటం విశేషం. ఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతర సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# తెనాలి అభివృద్ధిలో మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యన్నారాయణ సేవలు ఎనలేనివి



**మాజీమంత్రి అంబటి రాంబాబు**

**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణాభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మహనీయులు స్వర్గీయ అన్నా బత్తుని సత్యనారాయణ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ 33వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రకాశం రోడ్డు లోని ఏ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పర్యవేక్షణలో అన్నాబత్తుని సత్యనారాయణ చిత్రపటానికి మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మెరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కౌన్సిలర్ గా, చైర్మన్‌గా, శాసనసభ్యునిగా మంత్రిగా తెనాలి ప్రాంత అభివృద్ధికి స్వర్గీయ అన్నా బత్తుని సత్యనారాయణ చేసిన సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తనయుడు శివకుమార్ అదే తరహాలో, ప్రజలతో మమేకం కావడం ముదావహమన్నారు. మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున మాట్లాడుతూ డెల్టా రైతాంగానికి అండగా నిలిచిన గొప్ప వ్యక్తి స్వర్గీయ అన్నా బత్తుని సత్యనారాయణ అని ప్రశంసించారు. చేపట్టిన ప్రతి పదవికి వన్నె తీసుకురావడమే కాక ఆదర్శంగా నిలిచిన నాయకుడని కొనియాడారు. తెనాలి ప్రాంత రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని పేర్కొన్నారు. ఆయన వారసుడిగా అన్నా బత్తుని శివకుమార్ తెనాలి ప్రాంత అభివృద్ధికి కృషి చేసారని అన్నారు. లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర రాజకీయాల్లో, ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి స్వర్గీయ సత్యనారాయణ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ ప్రజాసేవే పరిమావధిగా ముందుకు వెళ్లిన నాయకుడని పేర్కొన్నారు. అనంతరం కళాశాల నుండి జయప్రకాష్ నగర్ లోని స్వర్గీయ సత్యనారాయణ సమాధి వరకు ర్యాలీగా వెళ్లి శివకుమార్, శ్రావణ్ కుమార్ పలువురు అభిమానులు, విద్యాసంస్థల సిబ్బంది, వైసిపి శ్రేణులు పూలమాలలు సమర్పించి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ,వైసీపీ శ్రేణులు, సత్యనారాయణ అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి రాకతో వేగంగా అభివృద్ధి పనులు

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్డీయే కూటమి అధికారంలోకి రావటంతో ఆంధ్రప్రదేశ్ లో ప్రతి చోటా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళ మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 28వ డివిజన్ లో సీతమ్మ కాలనీ మెయిన్ రోడ్డులో రూ.94 లక్షలతో 695 మీటర్ల సీసీ రోడ్డు %డ% అప్రోచ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నలుమూలల కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నియోజకవర్గంలో అభివృద్ధి అనే మాటకు, గత వైసిపి ప్రభుత్వం పాతర వేసిందని, ప్రధాన రహదారులు గుంతలమయం అయ్యాయని, కనీసం గడిచిన 5ఏళ్ల కాలంలో వీటిని పూడ్చకుండా ప్రజలకు



ప్రత్యక్ష నరకం చూపారని ఎమ్మెల్యే విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా గుంతలు లేకుండా చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్ని కొన్ని చోట్ల ప్యాచ్ వర్క్ పనులు, అవసరమైన చోట్ల బిటి రోడ్లు, సీసీ రోడ్ల పనులు ఇప్పటికే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. నియోజకవర్గంలో అన్ని చోట్ల రోడ్ల, డ్రైన్లు పూర్తి చేసి, ఇంటింటికీ సురక్షిత మంచినీటిని అందిస్తామన్నారు. త్వరలోనే గుంటూరు పశ్చిమ నియోజ కవర్గమును మౌళిక వసతుల కల్పనలో నెంబర్ 1 గా చేసి తీరుతామని ఎమ్మెల్యే గళ్లా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ సీసీ రోడ్డు, అప్రోచ్ ల నిర్మాణాలను నెల రోజుల లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో ఇప్పటికే శంకర్ విలాస్ బ్రిడ్జి, గడ్డిపాడు రైల్వే ఆర్.ఓ.బీకి నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే శ్యామల నగర్ ఆర్. యూ. బి కి కూడా నిధులు మంజూరు అవుతాయన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే గళ్ళ మాధవి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు యాదవ్, కసుకుర్తి హనుమంతరావు, మామిడి రామారావు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్యను రూపుమాపుదాం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాప దానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సీడాప్ ( సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 09-01-2025 వ




తేదీన గుంటూరు జిల్లలో రెండు ప్రదేశాలలో తెనాలి, గుంటూరు వెస్ట్ నందు జాబ్ మేళాలు నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలకు 10 కంపెనీలు వారు హాజరయ్యారు, ఈ జాబ్ మేళాల కి 243 మంది రిజిష్టర్ చేసుకోగా గుంటూరు వెస్ట్ నందు 47 మంది , తెనాలి నందు 26 మంది, రెండు జాబ్ మేళాలకు గాను 73 మంది ఉపాధి పొందినారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుంటూరు జిల్లా ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ శ్రీమతి దుర్గాబాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎస్.ఎస్.డి.సి ఎంప్లాయి మెంట్ సీడప్, కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## పర్సంటేజీ విధానాన్ని ఏపీలో అమలు చేయాలి : దిలీప్‌రాజా



**తెనాలి, మేజర్ న్యూస్ :** చలన చిత్ర రంగంలో తక్కువ బడ్జెట్ సినిమాల విడుదలకు తెలంగాణా ప్రభుత్వం ఆగస్టు 2 నుండి థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు థియేటర్లలో పర్సంటేజీ పద్ధతి ఆచరణలోకి వచ్చిన విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లోకూడా అమలు చేయాలని ‘ మా - ఏపి’ వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా కోరారు. స్థానిక ‘మా-ఏపీ’ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీప్ రాజ మాట్లాడుతూ గతంలోమాదిరిగా, థియేటర్లకు అద్దె చెల్లించకుండా పర్సంటేజీ పద్ధతి ఏర్పాటు వలన చిన్న సినిమా నిర్మాతలకు ఎంతో ఉపయోగమన్నారు. దీనివలన చిన్న సినిమాలు విడుదలకు నోచుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గ్లోబల్ ఫిలింస్ సునీల్ నారంగ్, యస్వీ క్రియేషన్స్ శిరీష్ రెడ్డిల దగ్గర ఏవిధంగా అగ్రిమెంట్లు జరుగుతున్నాయో అదే మాదిరిగా అగ్రిమెంట్లు రూపొందించు కోవాల్సిందిగా ఆంధ్రకు చెందిన చిన్న నిర్మాతలకు సూచించారు. ఖాళీ అగ్రిమెంట్లను ఇవ్వకూడదని దిలీప్ రాజా సలహా ఇచ్చారు. భారత దేశంలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లకు పర్సంటేజీ విధానంలో షేర్ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఎపిలో థియేటర్ల యాజమాన్యం సహకరించ వలసిందిగా ఆయన కోరారు. సమావేశంలో సహాయ దర్శకులు నరేష్ దోనే, మణివరన్ ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత అందించడంతో పాటు స్వయం సహాయక సంఘాల పురోభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని కళాక్షేత్రం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అధ్యక్షత వహించిన సభలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా, తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయి లో కృషి చేస్తామన్నారు. వివిధ అంశాలను ప్రస్తావిస్తూ మంత్రి నాదెండ్ల మనోహర్ తమ సుదీర్ఘ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం తెనాలి అర్బన్ రూరల్ గ్రామాల స్వయం సహాయక సంఘాలకు 20 కోట్ల 96 లక్షల 13 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, ఎంపీడీవో అత్తోట దీప్తి, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి తెలుగు వారి అత్యున్నత సాంప్రదాయక పండుగని, సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సుఖ సంతోషాలను నలుగురుతో పంచుకోటమే సంక్రాంతి అని, హిందూ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అన్నారు.సంక్రాంతి సంబరాలను వైభవంగా హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులు చిన్న నాటి నుండే తెలుసుకుని మసులుకోవాలని వివరించారు. తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ నేపధ్యం ప్రతిభంబించేలా హిందూ ఫార్మసీ కళాశాల నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, హిందూ ఫార్మసీ కళాశాల ప్రాంగణం సంక్రాంతి శోభ సంతరించుకుంది. హిందూ ఫార్మసీ చైర్మన్ జూపూడి రంగరాజు దంపతులు భోగి మంటలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంప్రదాయ వస్త్రధారణతో అలరించిన పతంగులు, ఊయలతో విద్యార్థిని,విద్యార్థులు సందడి చేసారు. సంక్రాంతి ప్రాముఖ్యము తెలియపరుస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మధుసూదన్ రావు, అరినరి చైర్మన్ మన్నవ రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ ఎం వి నాగభూషణ్, వైస్ ప్రిన్సిపల్ సీతారామయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి పుణ్యాలకు సాటి.. ఈ ముక్కోటి ఏకాదశి!

(మొదటి పేజీ తరువాయి)

రాక్షసుని సంహరించేందుకు, విష్ణుమూర్తి నుంచి ఒక అంశ వెలువడిందట. ఆమే ఏకాదశి అనే దేవత! ఏకాదశి సేవకు మెచ్చిన విష్ణుమూర్తి,తిథులలోకెల్లా ఏకాదశి గొప్పతిథిగా ఎంచబడుతుందనీ, ఎవరైతే ఆ రోజు నిష్ఠగా ఏకాదశి వ్రతాన్ని చేస్తారో వారు వైకుంఠాన్ని చేరుకుంటారనీ వరాన్ని ఒసగాడు. అందుకనే ప్రతి ఏకాదశినాడూ మన పెద్దలు క్రమం తప్పకుండా ఉపవాసం చేసేవారు. దీని వల్ల ఏకాదశి ఫలం అనే పుణ్యమూ, ఆరోగ్యమనే పురుషార్థమూ రెండూ లభించేవి. అయితే సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈధనుర్మాసంలోని ముక్కోటి ఏకాదశినాడు కనుక ఉపవాసం చేస్తే, మిగతాఏకాదశిరోజులలన్నింటిలోనూ ఉపవాసం ఉన్నంతఫలందక్కుతుందని నమ్మకం.వైకుంఠ ఏకాదశినాడు తప్పకుండా ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రత విధానం ప్రకారం దశమినాటి రాత్రి నుంచే ఉపవాసానికి ఉపక్రమించాలి. ఏకాదశినాడు కేవలం తులసితీర్థాన్ని మాత్రమే సేవిస్తూ ఆహారానికి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఏకాదశినాడు బియ్యంలో మురాసురుడు నివసిస్తాడని చెబుతారు. బియ్యంతో చేసిన ఆహారం పూర్తిగా నిషిద్ధం అని కరాఖండిగా చెప్పేందుకే ఈ మాట అని ఉంటారు. ఏకాదశినాడు కేవలం ఉపవాసం ఉండటమే కాదు ధ్యానంతోనూ, జపతపాలతోనూ కాలం గడపమని సూచిస్తారు పెద్దలు. ఇక ఆ రాత్రి కూడాభగవన్నామస్మరణతో జాగరణ చేయాలి. ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు అన్నారు కదా! ఆ ఆకలి, నిద్రలు రెంటినీ తట్టుకుని, వాటిని అదుపులో ఉంచుకోవడమే ఏకాదశి వ్రత విశిష్ఠత. ఇక మరునాడు ద్వాదశినాడు ఎవరికన్నా అన్నదానం చేసి ఆ తరువాత ఉపవాసాన్ని విరమించాలి. వైకుంఠ ఏకాదశినాడు వైష్ణవాలయాల్లో ప్రత్యేకంగా తెరిచి ఉంచే వైకుంఠ ద్వారంగుండా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఎదురుచూస్తారు. కలియుగ వైకుంఠమైన తిరుమలలో కూడా ఈనాడు, శ్రీవారి గర్భాలయాన్ని ఆనుకుని ఉన్న వైకుంఠప్రదక్షిణ మార్గం ద్వారా భక్తులు నడిచే భాగ్యం లభిస్తుంది. ఏకాదశినాడు తిరుమలలో జరిగే మలయప్ప స్వామివారి ఊరేగింపు, ద్వాదశినాడు స్వామివారి పుష్కరిణిలో జరిగే చక్రస్నానాలను దర్శించిన భక్తులు పుణీతులవుతారు. ముక్కోటి ఏకాదశి మార్గశిర మాసంలో వస్తే కనుక ఆ ఏకాదశిని మోక్షదైకాదశి అని కూడా అంటారు. వైఖానసుడు అనే ఒక రాజు తన తండ్రిని నరకలోకం నుంచి తప్పించేందుకు ఏకాదశి వ్రతాన్నినిష్ఠాగాఆచరించాడట. ఆతని వ్రత ఫలితంగా తండ్రి నరకం నుంచి విడుదలై స్వర్గలోకానికిచేరుకున్నాడట. అందుకని ఈఏకాదశికి మోక్షదైకాదశి అన్న పేరు వచ్చింది.

## చట్టం నుండి నేరగాళ్లు తప్పించుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

విషయమై అరెస్టు చేశారు. వారందరూ సంబంధిత పిఏసిఎస్‌లు, సీఈఓ లులు సంబంధిత అధికార పరిధిలోని జి డి సి సి బ్యాంకుల మేనేజర్ల సహాయంతో నకిలీ గుర్తింపు కార్డులను తయారు చేసుకుని, పిఏసిఎస్ ,బ్యాంకులలో జరిగే సాధారణ రుణ మంజూరు ప్రక్రియను ఉల్లంఘించి , కర్రి రవి చంద్రబాబు, ఉన్నగిరి లింగేశ్వరరావు, పండిత నాగరాజు, బత్తిపళంకి వీరయ్య, సరిపల్లి అప్పరాజు నారు వెంకట రెడ్డిలు అనే వ్యక్తులను నకిలీ రైతులుగా చూపిస్తూ వారి పేరు మీద నకిలీ పుస్తకాలను సృష్టించి, రుణాలు పొందారు. ఈ కేసులో ఇద్దరు మాజీ ఎమ్మార్వోలు, ముగ్గురు విఆర్వోలు, మాజీ బ్యాంకు మేనేజర్ ఉండడం విశేషం. 54 రుణాల మంజూరు సంబంధించి సుమారు రు.5 కోట్ల రూపాయల భారీ కుంభకోణాన్ని ఈ కేసు ద్వారా కనిపెట్టడం జరిగినది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు అనంతరం మిగిలిన ముద్దాయిలను కూడా అరెస్టు చేశారు. ఈ కేసు ఒక ఛాలెంజింగ్ గా తీసుకొని దర్యాప్తు జరిపి 11 మంది ముద్దాయిలను అరెస్టు చేయడంలో దిశ నిర్దేశం చేసిన సౌత్ డిఎస్పి మల్లికార్జున రావు కి, ప్రతిపాడు సీఐ శ్రీనివాసరావు కి, పెదనందిపాడు, కాకుమాను ఎస్ఐలు మధు పవన్, ఏక్నాథ్ కి వారి సిబ్బందికి ఎస్పీ సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు.

## జేమ్స్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ సోదరుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పాపతోటి జేమ్స్ మృతి చెందారు. గత కొంత కాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుది శ్వాస విడిచారు. జేమ్స్ మరణవార్త తెలిసిన వెంటనే శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి బొంగరాలబీడులోని ఆయన నివాసానికి వెళ్ళి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. జేమ్స్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జేమ్స్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే వారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తన సానుభూతిని వ్యక్తం చేశారు. జేమ్స్ కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున అన్ని విధాలా అండగా నిలుస్తామని లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. జేమ్స్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), దూపాటి వంశీ, పార్టీ నేతలు గులాం రసూల్, ఆలా కిరణ్, కాటూరి విజయ్, జానీ తదితరులు ఉన్నారు.

# 12వ తేదీన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతన ప్రదానోత్సవం

## చైర్మన్ డాక్టర్ డాక్టర్ ఇ.వి.నారాయణ




**గుంటూరు మేజర్ న్యూస్ :**

కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19 వ ఉపకార వేతన ప్రదానోత్సవం ను ఈ నెల 12వ తేదీ ఆదివారం గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో నిర్వహిస్తున్నట్లు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ,చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు. బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . రెండు తెలుగు రాష్ట్రాలలో 10వ తరగతి నుండి పిహెచ్.డి వరకు ప్రతిభ గల 555మంది పేద, మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు 22 లక్షల రూపాయల ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 7 వేలమంది విద్యార్థులకు 2 కోట్ల 10లక్షల రూపాయలను ఉపకార వేతనంగా అందించడం జరిగిందన్నారు. పేద ,మధ్యతరగతి యువతకు ఉపకార వేతనాలు అందించడమే కాకుండా కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా సొంత భవనం నిర్మించి సకల సదుపాయాలతో బ్యాంకింగ్ ,గ్రూప్స్ సహా అన్ని రకాల పోటీ పరీక్షలను అత్యల్ప ఫీజులతో విశేష అనుభవంగాల అత్యుత్తమ అధ్యాపకులతో ఆ అత్యాధునిక పద్ధతిలో శిక్షణ ఇస్తున్నామన్నారు .పేద, మధ్యతరగతి విద్యార్థులు కులమతాలకతీతంగా వారి తెలివితేటలు, మేధాశక్తిని ఉపయోగించి మంచి ఉద్యోగాలు సాధించడం ద్వారా రాష్ట్రంలో పేదరికంను నిర్మూలించాలి అన్నదే తమ సంస్థల లక్ష్యమన్నారు. ఈనెల 12న నిర్వహించే ఉపకార వేతన ప్రదాన ఉత్సవ సభలో ముఖ్యఅతిథిగా జస్టిస్ అమర్నాథ్ గౌడ్ పాల్గొంటారన్నారు. విశిష్ట అతిథులుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి పడమటి సుందర్ కుమార్, విశ్రాంత డీజిపి అత్తిలి సుధాకర్, విశ్రాంతి ఐ జి జక్కం శెట్టి సత్యనారాయణ, టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐఆర్ఎస్ అధికారులు సూదగాని రవిశంకర్ నారాయణ ,ముల్లపూడి సమత, ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉప్పాల వెంకట్రామయ్య, గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జెట్టి శివరాం ప్రసాద్ ,ప్రముఖ ఆడిటర్ నండూరి ఆనందకృష్ణ తదితరులు పాల్గొంటున్నారు. ట్రస్ట్ ల సభ్యులు , విరాళ దాతలు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావాలని డాక్టర్ ఇ.వి. నారాయణ కోరారు.

# పంచాయతీ కే కాదు.. నీతి, నిజాయితీకి ప్రథమ పౌరుడు

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**



అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ.... అందిన కాడకి దండుకొని కోట్లకు పడిగెత్తే ఈ రోజుల్లో ఆర్భాటాలకు, ఆడంబరాలకు తావివ్వకుండా.. నలుగురికి తల్లో నాలుకలా.. సహాయ సహకారాలలో ముందడుగు వేస్తూ... పంచాయతీకే కాదు.. నీతి, నిజాయితీలోనూ ప్రథమ పౌరుడుగా నిలిచారు. ఈ సర్పంచి 2013 సం. నుంచి మూడు పర్యాయాలుగా పంచాయతీ సర్పంచిగా కొనసాగుతున్న మరెవరో కాదు మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకొనబడిన కర్నాటి శ్రీనివాసరావు. రాజకీయాల్లో ఇటువంటి వ్యక్తులు ఉండటం అరుదు అనే చెప్పాలి. 5 వేల పైనే ఓటర్లు ఉన్న మేజర్ గ్రామపంచాయతీలో ఈ కాలంలో మూడుసార్లుగా ఒకే వ్యక్తి సర్పంచిగా ఎన్నుకోవడం గమనార్హం. ఒకసారి ఏకగ్రీవంగాను, రెండు మూడోసారి కూడా సర్పంచిగా గెలిచిన వ్యక్తికి ఇల్లు కూడా మంచిగా లేకపోవడం ఆయన సేవ తత్పరానికి, నీతి, నిజాయితీకి నిలుపుటద్దంగా నిలుస్తుంది. మండలంలో ఉన్న 12 గ్రామపంచాయతీలో అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీలో ఒకటిగా ఉన్న ఉప్పలపాడు గ్రామపంచాయతీ ఒకటిగా చెప్పుకోవాలి. మంచి మనిషిగా, గాంధీయవాది ఉప్పలపాడు గ్రామపంచాయతీకి మూడు పర్యాయాలుగా ఎన్నికై గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు పనిచేసే గ్రామ ప్రజల మన్ననలను పొందారు. గ్రామపంచాయతీలో ఒక్క రూపాయి కూడా ఆశించకుండా అవినీతి మచ్చలేని నాయకుడిగా ఉన్నారు. సొంత ఇల్లు నిర్మించుకోకుండా వర్షం వచ్చినా... ఎండ వచ్చినా.. ఇంటిపై పట్టాలు కప్పుకొని ఆ ఇంటిలోనే జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి నాయకులకు ప్రజలు, పార్టీ నాయకులు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన పెదకాకాని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని రాష్ట్రంలో అన్ని తహసిల్దార్ కార్యాలయం వద్ద అజీదారులతో అర్జీలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించబోతున్నామని అన్నారు.అందులో భాగంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో,మండలాల్లో, నగరాల్లో అన్ని జిల్లాల్లో తాలూకా కార్యాలయాల వద్ద కార్యక్రమాన్ని నిర్వహించుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు



**పెదకాకాని,మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన పెదకాకాని కోమటిగుంట వద్ద ఉన్న సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బండారు పుష్పావతి ఆలయ పూజారి సుధీర్, భక్తులు పాల్గొన్నారు.

# రైతుల కష్టానికి ఫలితం వచ్చే పండుగ సంక్రాంతి

## - వివాలో వైభవంగా సంక్రాంతి సంబరాలు - మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



**పెదకాకాని మేజర్ న్యూస్ :**

రైతుల కష్టానికి ఫలితం వచ్చే పండుగ సంక్రాంతి అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నంబూరు వివా ది స్కూల్ నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు వారి పండుగని, సంస్కృతి,సాంప్రదాయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సుఖ సంతోషాలను నలుగురుతో పంచుకోటమే సంక్రాంతి అని, సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తెలుగుదనం ఉట్టిపడేలా గ్రామీణ నేపథ్యం ప్రతిభంబించేలా వివా ది స్కూల్ నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గడ్డివాములు, దాన్యపు బస్తాలతో వివా పాఠశాల ప్రాంగణం సంక్రాంతి శోభ సంతరించుకుంది. వివా- వివిఐటి సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అరుణప్రియ దంపతులు భోగి మంటలతో ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరయిన మాజీమంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిన్నారులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. సాంప్రదాయ వస్త్రధారణతో అలరించిన చిన్నారులు, పల్లెసంబంరాలలో భాగమైన గోపూజ, పొంగళ్ళు, పతంగులు, ఊయలలు, జోడెద్దులబండి, కోడిపందాలతో సందడిచేసారు. సంక్రాంతి ప్రాముఖ్యము తెలియపరుస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హరిదాసు కీర్తనలు, సోదెమ్మ, బసవన్న, పిట్టలదొర వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, గీతాలాపనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ టి. కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డా.సి. హెచ్ సరళ, వివా,గుంటూరు క్యాంపస్ హడ్ మమిళ్లపల్లి వేదవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## - సూదుల చిన్న మల్లయ్య.



సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామం నందు మాజీ సర్పంచ్ సూదుల చిన్న మల్లయ్య సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ్చమల్లపాడు గ్రామ అభివృద్ధికి సహకరించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మాచర్ల నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గ్రామానికి సిమెంట్ రోడ్లు తీసుకురావడం మంచి పరిణామం కొనియాడారు. ఈ కార్యక్రమంలో రచ్చమల్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సూదుల చిన్న మల్లయ్య, సూదుల నారాయణ, సూదిల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1200 కోట్లతో వాటర్ గ్రిడ్

- ఎంపీడీవో ప్రసాదరావు.
- ఈ పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు.
- నాగార్జునసాగర్ మేరీ మాత గుడి సమీపంలో వాటర్ గ్రిడ్ నిర్మాణానికి ఏర్పాట్లు.
- ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు సన్నాహాలు.
- త్వరలోనే తీరనున్న పలు గ్రామాలకు త్రాగునీటి సమస్య.



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండల ప్రజల త్రాగునీటి అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 1200 కోట్లతో వాటర్ గ్రిడ్ నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లుగా వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాదరావు తెలియజేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా మేరీ మాత గుడి వద్ద నుండి ఈ వాటర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన ఆయన తెలియజేశారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వాటర్ గ్రిడ్ ద్వారా మాచర్ల నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలకు త్రాగునీటి అవసరాలను తీర్చవచ్చని, ప్రతి గ్రామంలో ప్రత్యేక నీటి ట్యాంకుల నిర్మాణం ద్వారా గ్రామస్తులకు నీటి సరఫరా చేయనున్నట్లుగా తెలియజేశారు.

# మాటంటే మాటే

- రాష్ట్ర వేడుకగా వడ్డే ఓబన్న జయంతి

**వినుకొండ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో నడుస్తున్నది పేదలు, శ్రమ జీవుల ప్రభుత్వం వారి కష్టాన్నే కాదు చరిత్రను, సంస్కృతిని గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని జీవి ఆంజనేయులు కొనియాడారు అభివృద్ధి అంటే టిడిపి అంటేనే అభివృద్ధి అని మరోసారి నిరూపిస్తూ వడ్డెర్ల సోదరులకిచ్చిన మాట ప్రకారం వారి ఆరాధ్యుడు, స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించిన గౌరవనీయులైన సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌కి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు.




# సచివాలయ కార్యదర్శులు రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను అడ్డుకోవాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

సచివాలయ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో భాధ్యతతో విధులు నిర్వహించాలని, రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలి దశలోనే అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ కోబాల్ట్ పేట, పట్టాభిపురం, తారకరామ నగర్ ప్రాంతాల్లో పర్యటించి సచివాలయ కార్యదర్శులకు, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే పారిశుధ్యం, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా సమస్యలపై సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా భాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు సచివాలయ పరిధిలో ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను తొలిదశలోనే అడ్డుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనులను నేరుగా పరిశీలించిన తదుపరే బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామన్నారు. ఇంజినీరింగ్ అధికారులు నూతన రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనల్లో తప్పనిసరిగా ఎండ్ టు ఎండ్



రోడ్, డ్రైన్లు, ఉండేలా చూడాలన్నారు. తారకరామ నగర్ రోడ్ విస్తరణ పనులకు ఆర్డిపిని వేగంగా సిద్దం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటాలి : డీఈవో రేణుక

**గుంటూరు మేజర్ న్యూస్ :**

జనవరి 7, 8 తారీఖులలో విజయవాడ రూరల్ లోని మురళి రిసార్ట్ నందు జరిగిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన గుంటూరు జిల్లా విద్యార్థులను మరియు గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖాధికారిణి సీ.వి రేణుక అభినందించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో పాల్గొనే 35 ప్రాజెక్టులను ఎంపిక చేయగా అందులో అత్యధికంగా నాలుగు ప్రాజెక్టులు గుంటూరు జిల్లాకు సంబంధించినవే ఉండడం మన జిల్లాకు గర్వకారణమని తెలిపారు. దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విజేతలను వారి ప్రాజెక్టుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. తమ ప్రాజెక్టులను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఉషాకుమారి, గైడ్ టీచర్లు అరుణకుమారి, రామాంజనేయులు, ఆరిఫ్ బేగ్, శివారెడ్డి, భాస్కరరావు పాల్గొన్నారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు ఎంపిక కాబడిన ప్రాజెక్టులు, విజేతల వివరాలు విద్యార్థి వ్యక్తిగత విభాగంలో నారాకోడూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నజ్మ (ప్రాజెక్ట్: సర్వింగ్ రోబోట్). , ముట్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థి పవన్ దుర్గ (ప్రాజెక్ట్: సోలార్ హెల్మెట్), విద్యార్థి గ్రూపు విభాగంలోలి ఎస్.ఎస్.ఎన్.ఓ. హైస్కూల్, గుంటూరు విద్యార్థినిలు అనీసా బేగం, ఎర్చిత (ప్రాజెక్ట్: గగన్ యాన్ మిషన్)., టీచర్ విభాగంలో జి.జి.పాలెం హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసరావు (ప్రాజెక్ట్:ఎలక్ట్రో మాగ్నటిజం).



# భారీ వర్షాల వలన నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

## ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు

గుంటూరు మేజర్ న్యూస్ :

గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలు వరదల వలన వ్యవసాయంలో అనేకమంది వ్యవసాయ మోటర్లు , ఆయిల్ ఇంజన్లు, వ్యవసాయ పరికరాలు దెబ్బతిని నష్టపోయిన వివరాలను వెంటనే సేకరించి ప్రకటించాలని ,నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు .కౌలు రైతు, రైతు సంఘాలు పోరాడిన ఫలితంగా ఈ నష్టం వెలుగులోకి వచ్చిందని, తద్వారా రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ 2024 నవంబర్ 7న ఈ నష్టాన్ని ఎన్యుమరేట్ చేయాలని ఐదు జిల్లాల కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తూ లెటర్ రాసిందని, వెంటనే ఈ అంచనాకు ప్రత్యేక బాధ్యులను కేటాయించాలని జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. ఇంతవరకు నష్టాన్ని అంచనా వేయలేదని, నష్టాన్ని అంచనా వేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు .వర్షాలు ,వరదల సమయంలో పంట నష్టం తో పాటు ఈ వ్యవసాయ పరికరాలను కూడా తీవ్రంగా నష్టపోయినట్లు తమ సర్వేలో తేలిందని హరి బాబు తెలిపారు .వెంటనే జరిగిన నష్టాన్ని అంచనా వేస్తే నష్టపరిహారం కూడా త్వరగా వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా రెవెన్యూ ఆఫీసర్ గారు మాట్లాడుతూ వెంటనే నష్టాన్ని అంచనా వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ ,జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు ,జిల్లా అధ్యక్షులు మనవ నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచు మాటి అజయ్ కుమార్, పఠాన్ ఇస్మాయిల్ ఖాన్ ,సిహెచ్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**నూజెండ్ల మేజర్ న్యూస్:-**



పెద్దవరం పాఠశాలలోఘనంగా సంక్రాంతి సంబరాలు పాఠశాలలకు రేపటినుండి సంక్రాంతి సెలవులు కనుక గురువారం నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు. పిల్లలు హరిదాసుల వేషాలతో అలరించారు. భోగి మంటలు, గాలిపటాలు ఎగురవేశారు. హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశేషాలను వివరించారు. హాజరైన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ముగ్గుల్లోని గొబ్బెమ్మల చుట్టూ, భోగి మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యం చేశారు. హాజరైన గ్రామస్తులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు





పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలో కే.ఎస్.ఆర్ విద్యాసంస్థలు, కొండమోడు పిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా మొదటి రోజు బాల, బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని,ఇలా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలు అనుగుణంగా సంక్రాంతి పండుగను మూడు రోజులు కుటుంబ సమేతంగా ఆంధ్రులు జరుపుకుంటారని, మొదటి రోజు భోగి మంటలతో పండగ ప్రారంభమవుతుందని, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని, భారతీయుల పెద్ద పండుగ సంక్రాంతి అని, ఇంతకుముందు సంక్రాంతి వస్తే ఇంటి ముందు రంగవల్లికలు, గంగిరెద్దులు హరిదాసుల సందడితో గ్రామాలు కళ కళ లాడేవని, నేడు గంగిరెద్దులు, హరిదాసులు ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటి నుండి 19 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యములలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు తెలియజేయడమేమనగా అకడమిక్ క్యాలెండర్ 2024 2025 ప్రకారము సంక్రాంతి సెలవులు తేది: 10.01.2025 నుండి 19.01.2025 వరకు ప్రకటించడమైనది. పాఠశాలలు తేది: 20.01.2025 (సోమవారము) న పునః ప్రారంభమవుతాయి. అలాగే మిషనరీ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు తేది: 11.01.2025 నుండి 15.01.2025 వరకు ప్రకటించడమైనది. మిషనరీ పాఠశాలలు తేది: 16.01.2025 (గురువారం)న పునః ప్రారంభమవుతాయి. కావున జిల్లా లోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా జిల్లావిద్యాశాఖాధికారి.సి.వి రేణుక ఒక ప్రకటనలో తెలియజేసారు.

## అంబరాన్ని అంటీన సంకురాత్రి సంబరాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు**

**కోలాహలంగా పాల్గొన్న పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపిన సంకురాత్రి సంబరాలు**

**తెలుగు సంప్రదాయాలు అనుగుణంగా తిరుమల అక్స్ఫర్డ్ సంకురాత్రి సంబరాలు**

**అంబరాన్ని తాకిన సంకురాత్రి సంబరాలు**





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు హాజరైనారు. ఆయన మాట్లాడుతూ.. పండగ యొక్క ప్రాముఖ్యత మన సంప్రదాయాల పట్ల విలువలు పిల్లలకు తెలియజేయాలన్నదే మా యొక్క ముఖ్య ఉద్దేశం సంక్రాంతి పండగకు ఎంతో చరిత్ర ఉంది. ఆ పండగ యొక్క ప్రాముఖ్యతను నేటి తరం పిల్లలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ సంక్రాంతి సంబరాలను ఏర్పాట్లు చేయటం జరిగింది అని అన్నారు.

పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ వాతావరణాన్ని కనబరిచేలా విద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ పద్ధతులను, పిండి వంటలను, వాస్తవికతను తలపించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కలపను తెచ్చి భోగి మంటలను వేశారు. విద్యార్థులు రూపొందించిన బొమ్మల కొలువు వీక్షకులను ఆకట్టుకుంది. దేవునికి నైవేద్యం సమర్పణ, పాలు పొంగించడం వంటి సంప్రదాయ బద్ధమైన ప్రక్రియలను ఏర్పాటు చేశారు. బాలబాలికల నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు. 2025 సంవత్సరం అందరూ పాడిపంటలతో ఆనాటి పెద్దలు సాంప్రదాయ బద్ధంగా ప్రవేశపెట్టిన భోగి సంక్రాంతి పండగ తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్లో చాలా బ్రహ్మాండంగా సంబరాలు అలరించాయి. భోగి నాడు భోగి మంటలు, అరిసెలు , పిండి రుబ్బే విధానం, గతంలో మన సాంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తెలుగువారి పండుగ సంకురాత్రి పండుగని వక్తలు సంబోధించారు. బ్రహ్మాండంగా, ఘనంగా నిర్వహించుకున్నాం. అనంతరం అన్ని విధాలా, అందరం బాగుండాలని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, అందరికీ మంచి జరగాలని ఈ నూతన సంవత్సరంలో పాడిపంటలతో రైతు సోదరులు అందరూ చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక సారి అందరికీ ఆక్స్ఫర్డ్ ప్రిన్సిపాల్ విద్యార్థులకు భోగి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ నరసరావుపేట ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ రవిపాటి శ్రీనివాసరావు ఆక్స్ఫర్డ్ ప్రిన్సిపాల్ ఎన్ నరేష్ ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**కొల్లిపర, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగులసంఘం (ఏపీజీఈఏ) దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను కొల్లిపర మండలరెవెన్యూ అధికారి గుమ్మడి సిద్ధార్థ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషకరమన్నారు.ఈ క్యాలెండర్ లో ప్రభుత్వ సెలవు దినాలు, ఐచ్ఛిక సెలవు దినాలు రూపొందించడం వలన ఉద్యోగులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఉద్యోగులందరూ స్నేహపూర్వకంగా సోదర భావంతో కలిసిమెలిసి రూపొందించుకొనుట ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల యూనిట్ సహాధ్యక్షులు వంకదార సుబ్బారావు, కార్యదర్శి తిప్పారెడ్డి మనోహర్ రెడ్డి , ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ నూకవరపు శ్రీలక్ష్మి, , డిప్యూటీ తాసిల్దార్ ఉప్పాల రాజేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె. వంశీకృష్ణ జూనియర్ అసిస్టెంట్ బి కిరణ్, వీఆర్వో షేక్ బాషా భాస్కర్, ప్రకాష్ ,కిరణ్ ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద ప్రజలకు కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....

కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం నిరుపయోగమైన ప్రదేశాలలో ఇళ్ల స్థలాలను ఇచ్చి పేదలను మోసం చేసిందన్నారు. కనీసం ఇంటి స్థలాలను కూడా చూపించలేని పరిస్థితిలో గత వైసీపీ ప్రభుత్వం నిరుపేదలను మోసం చేసిందన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామ, వార్డు సచివాలయాలలో అర్జీలను అందజేయడం జరిగిందని, ఆ అర్జీలను లబ్ధిదారులతో కలిసి శుక్రవారం ఉదయం 10 గంటలకు మంగళగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామ, వార్డు సచివాలయాలలో అర్జీలు ఇచ్చిన లబ్ధిదారులందరూ తహసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 23వ వార్డుకు చెందిన దాసరి కళావతికి రూ 97,196 లు, 15వ వార్డుకు చెందిన బాదంగంటి కార్తీక్ కు రూ. 53,400 లు, ఎన్.సి.సి రోడ్డుకు చెందిన శిరందాస్ యోగ ప్రియాకు రూ. 44,406 లు, వెజిటబుల్ మార్కెట్ కు చెందిన పూజల బాలయ్యకు రూ. 30,786 లు, మార్కండేయ కాలనీకి చెందిన పందేటి తిరపతయ్యకు రూ. 27,941 లు, షేక్ నసీమకు రూ. 30,786 లు, ద్వారకానగర్ కు చెందిన తిరుమలశెట్టి రాఘవేంద్రకు రూ. 25,350 చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమను అదుకున్నందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన తమకు ముఖ్యమంత్రి సహాయనిధి చేయూత నిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కమిటీ సభ్యులు కొదమల సైమన్, కారంపూడి చిరంజీవి, నక్కా రాజశేఖర్, 18వ వార్డు అధ్యక్షులు దామర్ల రాంబాబు, 10వ వార్డు అధ్యక్షులు కౌతరపు శ్రీను, ప్రధాన కార్యదర్శి వంగర హనుమాన్, 23వ వార్డు అధ్యక్షులు నూతక్కి మోహన్, ప్రధాన కార్యదర్శి యెడ్లూరి చిరంజీవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల కనకదుర్గమల్లేశ్వరి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మాజీ కౌన్సిలర్ దామర్ల పద్మజ, 25వ వార్డు ప్రధాన కార్యదర్శి పాగోలు శంకర్, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ సభ్యులు మద్దిరాల రమేష్ బాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రాయపాటి విజయ్, షేక్ అన్వర్, మాచర్ల శ్రీను, షేక్ సుభానీ, గజ్జల వెంకటరమణ, చందోలు కిరణ్, అందే మురళీ, బుల్లా రాము, రావూరి విజయనంద్, బచ్చుల హనక్, నూతక్కి జోసఫ్, నిడమనూరి రవి, సంకూరు నాగభూషణం, తమ్మిశెట్టి హరికృష్ణ, కౌతరపు శ్రీను, చెరుకు పూర్ణ, గంజి మల్లేశ్వరరావు, ఉడతా లావణ్య, బిట్రా మాధురి, గోరంట్ల లావణ్య, తిరుమలశెట్టి వేణు, మాతంగి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పాల్గొనే నారెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్వం సిద్ధం



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం జరిగే నారెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కానున్న నేపథ్యంలో హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు జిఎంసి నుండి చేపట్టాల్సిన పారిశుధ్య పనులను, రోడ్ల ప్యాచ్ వర్క్ లను పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ హెలిప్యాడ్ నుండి సభ జరిగే హనుమయ్య కంపెనీ వరకు అధికారులతో కలిసి పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనలో జిఎంసి నుండి చేపట్టాల్సిన పారిశుధ్యం, ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయాలన్నారు. పర్యటన మార్గంలో అనధికార హోర్డింగ్స్ ని తొలగించాలని పట్టణ ప్రణాళికాధికా రులకు, డెబ్రిస్ తొలగించాలని ప్రజా రోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటన మార్గంలో విధుల నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలని ఆయా విభాగాదిపతులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృత, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఏడిహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంగళాద్రి నృసింహుని ముక్కోటి ఏకాదశి

**ఉత్తరద్వారంలో దర్శనం ఇవ్వనున్న నృసింహస్వామి**

**బంగారు శంకుతో భక్తులకు తీర్థం**

**అన్ని ఏర్పాట్లు పూర్తి**







**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ప్రముఖ పుణ్యక్షేత్రం మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి ముస్తాబైంది. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి 11 గంటల వరకూ ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారంలో దర్శనం ఇవ్వనున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. ఇప్పటికే దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. స్వామివారిని దర్శించుకునే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతిస్తారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు బంగారు శంకుతో తీర్థం అందజేయనున్నారు. ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఆలయ సహాయ కమిషనర్ ఎ కోటిరెడ్డి, నగర కమిషనర్ అలీం భాషా తదితరులు పర్యవేక్షిస్తున్నారు. కాగా నృసింహస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ, పట్టణ సీఐ వినోద్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాసరావు, తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు లు పోలీస్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం తరలి వచ్చే భక్తులు దేవాలయ, పోలీస్ శాఖల అధికారులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ కరీముల్లా భాషా పై దాడి హేయమైన చర్య

## సయ్యద్ అమీర్అలి జిల్లా మైనారిటీ అధ్యక్షులు



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :

యడ్లపాడు మండలం కొత్తపాలెం గ్రామంలో వక్ఫ్ బోర్డు కు చెందిన దర్గా భూములు ఆక్రమణలకు గురి అయ్యాయని ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశములతో భూముల పరిశీలనకు వెళ్లిన వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కరీముల్లా భాషా పై ఆక్రమణదారులు అయినటువంటి వైసీపీ నాయకులు మాధవరావు తదితరులు దాడి చేయడం హేయమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు సయ్యద్ అమీర్అలి టీడీపీ పల్నాడు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఏ మేరకు మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై వెంటనే విచారణ చేపట్టి ఆక్రమణదారులను, వారి వెనుక ఉన్న వైసీపీ పెద్దలను గుర్తించి తగు చర్యలు తీసుకొని వక్ఫ్ భూములను కాపాడాలని, పల్నాడు జిల్లాలో ఉన్న వక్ఫ్ భూములను గుర్తించి కాపాడాలని, వక్ఫ్ బోర్డ్ కరీముల్లా భాషా పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జనసేన పార్టీలో చేరికలు

వినుకొండ మేజర్ న్యూస్:-మండలంలోని గోకనకొండ ఎస్సీ కాలనీ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ చేతులు మీదగ వైసీపీ నీ వీడి 25 కుటుంబాలు జనసేన పార్టీ కండవులు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు,వినుకొండ మండల అధ్యక్షుడు గండికోట మణికంఠ, శావలపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్,ఆకుల వారి నీటి సంఘం ప్రెసిడెంట్ వల్లెం వెంకటేశ్వర్లులు, గద్దల సుమంత్,అమర్తపుడి పెద్ద రూబెన్,గద్దల ఇసాక్,గద్దల పాలయ్య,గద్దల విల్సన్ ,అమర్తపుడి తిరుపతయ్య ,అమర్తపూడి రాంబాబు,గద్దల రవికుమార్ ,గద్దల కోటయ్య ,గద్దల బాబు లోయ బాబు, పాలెపోగు పవన్ కుమార్,అమరతబడి మీసయ్య,గద్దల ఆదం బాబు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం దార్శనికతకు నిదర్శనం ఆర్టీజీఎస్

**క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి డాటా ఎంతో ముఖ్యం**
**ప్రభుత్వ పనితీరులో ఆర్టీజీ సహకారం ఎంతో అవసరంలి**
**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఒక నిదర్శనమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. టెక్నాలజీలో పాలన కొత్త పుంతలు తొక్కించగలమని ఆర్టీజీఎస్ ద్వారా సీఎం నిరూపించారని తెలిపారు. గురువారం ఆయన సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మంత్రికి స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతమంది వ్యవస్థ కలిగి ఉండటం అద్భుతమన్నారు. ఈ సాంకేతిక సదుపాయంతో ప్రభుత్వంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చేపట్టగలమన్న నమ్మకం ఆర్టీజీఎస్‌ను చూశాకా కలుగుతోందన్నారు. టెక్నాలజీ కలిగి ఉండటం ఒక ఎత్తైతే, డాటా కలిగి ఉండటం అనేది చాలా ముఖ్యమన్నారు. డాటా వాస్తవాన్ని చాటుతుందని, డాటాను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తులు, పథకాలు అమలు తీరు, లబ్దిదారులకు పథకాలు ఎలా అందుతున్నాయి తదితర అంశాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను ప్రజలకు ఒక పద్దతి ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ, పురపాలక స్థాయిలో అందించడానికి ఆర్టీజీఎస్ చక్కగా పనిచేస్తోందన్నారు. ఈ సమాచారంలో శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అలాగే కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచేలా ఉపయోగించుకోవచ్చని ఆర్టీజీఎస్‌ను చూశాకా నమ్మకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాంకేతిక సహకారం అందించడంలో అద్భుతంగా పనిచేస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రం, ఒకే పౌరుడు, ఒకే డాటా విధానంతో స్మార్ట్ గవర్నెన్స్‌ను ప్రజలకు అందించే విధంగా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు తనవద్ద ఉన్న డాటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో అపారమైన డాటా లభ్యమవుతోందని, అయితే ఇప్పటి వరకు ఈ డాటా అంతా ఒకే చోట అనుసంధానం కాలేదని, ఆర్టీజీఎస్ ఇప్పుడు అన్ని శాఖల్లో లభ్యమవుతున్న డాటాను సేకరించి ఒక పెద్ద డాటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు, డీప్‌టెక్ సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని ఈ డాను విశ్లేషించి ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం అందించడానికి ఆర్టీజీఎస్ సహకారం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పల్లెకు ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి రాబోతోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం! అధికారులను నిలదీద్దాం!!

**ఆరోగ్య కార్యకర్తల పునర్ నియామకంపై ప్రసాదరావు ప్రశ్న**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉద్యోగాల నుంచి తొలగించిన వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్యసహాయకుల పునర్నియామకం విషయంలో జరుగుతున్నా జాప్యంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం! అధికారులను నిలదీద్దాం!! అని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం నాడాయన పత్రికల వారితో మాట్లాడుతూ, ఆరోగ్యసహాయకులకు జరిగిన తీవ్రమైన అన్యాయం గురించి వివరించారు. హైకోర్టు తీర్పు పేరుతో రాష్ట్రంలోని 920 మంది ఆరోగ్యసహాయకులను ఒక్కసారిగా తొలగించిన ప్రభుత్వం, అదే హైకోర్టు చెప్పిన విధంగా మెరిట్ ఆధారంగా తిరిగి వారిని పునర్నియామకం చేసుకునే విషయంలో తీవ్ర అలక్ష్యం చేస్తోందన్నారు. వీరిని తొలగించి నెల రోజులు దాటిపోయినా ఈరోజు వరకూ వారికి ఎటువంటి న్యాయం జరగకపోవడం దారుణమన్నారు. ఉద్యోగాలు కోల్పోయిన బాధితులంతా యాభై ఏళ్ల వయస్సుపై బడిన వారే కావడంతో ఈ వయస్సులో తామేం చేసి బ్రతుకుతామని వారంతా తీవ్ర ఆందోళనతో వున్నారన్నారు. ఇప్పటికే ఈ ఉద్యోగాలు తొలగింపుతో నలుగురు హఠాన్ మరణాలతో బలై పోయారని, మరింతమంది బలికాక ముందే వీరిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఇదే విషయమై అధికారులను కలిసేందుకు, ప్రభుత్వానికి పరిస్థితి తెలియజేప్పి బాధితులకు న్యాయం జరిగే విధంగా తమకు అండగా నిలవాలని అభ్యుదయవాదులైన నేతలను తాము కలుస్తున్నామని ఆయన చెప్పారు. ఆరోగ్యసహాయకులకు పునర్నియామకం జరిగే వరకూ తాము నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహిస్తూనే వుంటామని ప్రసాద్ వెల్లడించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# మాతృభాష ద్వారానే ధారణాశక్తి సాధ్యం

**పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




విద్యార్థుల్లో మాతృభాష ద్వారానే ధారణాశక్తి పెంపు సాధ్యమవుతుందని పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలో విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను మనసా,వాచా, కర్మన గ్రహించాలన్నారు. విద్యార్థులందరూ చదువలు సారాంశాన్ని గ్రహించాలని, చదివేకొద్దీ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. జ్ఞానంతో సమానమైన ఐశ్వర్యం లేదన్నారు. జ్ఞానం తెలుసుకునేకొద్దీ ఔచిత్యం పెరుగుతూనే ఉంటుందన్నారు. విద్యార్థులు నిరంతరం చదువుతూ ఉండాలన్నారు. రోజు రోజుకు జ్ఞానాన్ని పెంచుకుంటూ పోతే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి సత్యాన్వేషణతో కూడిన అధ్యయనశీలి ఉండాలన్నారు. జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మీ భవిష్యత్తు బంగారంగా ఉంటుందన్నారు. తాను ఇప్పటికీ రోజుకు 4 నుంచి 5 గంటలు చదువుతున్నాని తెలియజేసారు. విద్యార్థులు ప్రతిరోజూ ధ్యానం చేయటం వలన ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చున్నారు. ఏకాగ్రత, ధారణశక్తికి మించిన బలం విద్యార్థులకు ఏదీ లేదన్నారు. గురువు అనుగ్రహం ఉన్న విద్యార్థులు ఏదైనా సాధిస్తారని కితాబిచ్చారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, చదువుకోక పోతే జరిగే అనర్థాలను రామాయణం, మహాభారతంలోని సన్నివేశాలను వివరిస్తూ విద్యార్థులకు తెలియజేసారు. ప్రతి విద్యార్థి నిబద్ధతతో మనస్సును లగ్నం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో వారి అంతిమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
సంక్రాంతి శుభాకాంక్షలు..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు, మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి, సెల్ : 8341408201
వై.ఏసుబాబు, గురజాల ఆర్సీ ఇన్‌చార్జి, సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు, సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి, సెల్ : 9866246951
చెవుల రంగారావు, మెడికల్ రిపోర్టర్, గుంటూరు, సెల్ : 9490544635
యం.కృష్ణ, మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి, సెల్ : 9393309149
వి.రవికుమార్, తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి, సెల్ : 99083 38200
డి. చైతన్య, వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి, సెల్ : 9381968453
వి.లూథర్, నరసరావుపేట రిపోర్టర్, సెల్ : 7799382078
జి.ఏలియా, ముప్పాళ్ళ రిపోర్టర్, సెల్ : 9392231959
బి.సాంబశివరావు, రాజుపాలెం రిపోర్టర్, సెల్ : 9949382676
రమేష్, దుగ్గిరాల రిపోర్టర్, సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు, పెదకాకాని రిపోర్టర్, సెల్ : 9948175840
కె.నాగరాజు, రిపోర్టర్, గుంటూరు, సెల్ : 7799881000
డి.రమేష్, ఈపూరు రిపోర్టర్, సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ, నూజెండ్ల రిపోర్టర్, సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్, శావల్యాపురం రిపోర్టర్, సెల్ : 7989434737
వి.వెంకట్‌రెడ్డి, బొల్లాపల్లి రిపోర్టర్, సెల్ : 8019199991
బి.గురవయ్య, వినుకొండ క్రైం రిపోర్టర్, సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ, రెంటచింతల రిపోర్టర్, సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు, దుర్గి రిపోర్టర్, సెల్ : 8185815858
టి.శ్రీకాంత్, వెల్దుర్తి రిపోర్టర్, సెల్ : 9912818723
పి.మణికంఠ, మాచర్లటౌన్ రిపోర్టర్, సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్, మాచర్ల క్రైం రిపోర్టర్, సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు, మాచవరం రిపోర్టర్, సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు, యడ్లపాడు రిపోర్టర్, సెల్ : 8309237441
రమేష్, క్రోసూరు రిపోర్టర్, సెల్ : 9493148828
రాజ్‌కుమార్, పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్, సెల్ : 9160218268
షేక్ నాగూర్, నకరికల్లు రిపోర్టర్, సెల్ : 98489 26300
పి.ఆనంద్, వినుకొండ రూరల్ రిపోర్టర్, సెల్ : 8125125239
నాగరాజు, మంగళగిరి టౌన్ రిపోర్టర్, సెల్ : 9032258913
రమేష్, నరసరావుపేట రూరల్ రిపోర్టర్, సెల్ : 7075942600
అక్కిరెడ్డి, నరసరావుపేట మెడికల్ రిపోర్టర్, సెల్ : 9849134987